• పాక్ బందీగా మన జవాన్

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

శుక్రవారం FRIDAY 25.4.2025

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 10+8 Pages: 10+8

సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 320 ‖ వెల (Price) రూ.6.50


శుక్రవారం, సూర్యోదయం: 5-53, సూర్యాస్తమయం: 6-35. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం కృష్ణ పక్షం తిథి: ద్వాదశి పగలు 11-45 వరకు, తదుపరి త్రయోదశి. నక్షత్రం: పూర్వాభాద్ర ఉదయం 8-53 వరకు, తదుపరి ఉత్తరాభాద్ర. వర్జ్యం: సాయంత్రం 5-29 నుంచి సాయంత్రం 6-56 వరకు. రాహుకాలం: ఉదయం 10-39 నుంచి పగలు 12-14 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-26 నుంచి ఉదయం 9-16 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-39 నుంచి పగలు 1-30 వరకు. అమృతకాలం: రాత్రి 2-08 నుంచి రాత్రి 3-34 వరకు.






పొరపాటున దేశ సరిహద్దు దాటి పాకిస్థాన్ రేంజర్లకు చిక్కిన బీఎస్ఎఫ్ జవాన్ పీకే సింగ్

• బీహార్ ఎన్నికల ముందస్తు సభలో మోదీ



బీహార్‌లోని మధుబనిలో జరిగిన ర్యాలీలో సభా వేదికపై ప్రధాని మోదీ, బీహార్ సీఎం నితీశ్‌కుమార్ ముచ్చట్లు

• రాష్ట్రపతి ముర్ముతో అమిత్‌షా భేటీ



గురువారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి పహల్గాం ఉగ్రదాడి గురించి వివరిస్తున్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా

# భద్రతా వైఫల్యం నిజమే!

## అఖిలపక్ష సమావేశంలో అమిత్‌షా అంగీకారం

కశ్మీర్‌లో ఉగ్రదాడి, తదనంతర పరిణామాలు భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలకు దారితీస్తున్నాయి. ఉగ్రదాడికి పాకిస్థానే కారణమంటూ భారత ప్రభుత్వం ప్రకటించిన నిర్ణయాలపై పాక్ ప్రతీకార చర్యలకు దిగింది. మరోవైపు కశ్మీర్‌లో భద్రతా వైఫల్యం వల్లే ఉగ్రదాడి జరిగిందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా గురువారం అఖిలపక్ష సమావేశంలో అంగీకరించినట్టు విశ్వసనీయ వర్గాలు చెప్పాయి. ఉగ్రదాడి విషయంలో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్నా మద్దతిస్తామని వివిధ రాజకీయ పార్టీల నేతలు హామీ ఇచ్చారు. అయితే ప్రధాని మోదీ అఖిలపక్ష సమావేశానికి హాజరు కాకుండా బీహార్‌లో ఎన్నికల ర్యాలీకి వెళ్లడంపై విపక్షాల నుంచి విమర్శలు వ్యక్తమయ్యాయి

**ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయండి**
మేం మీకు మద్దతుగా ఉంటాం: విపక్షాలు

**పాకిస్థాన్ అదుపులో భారత జవాన్**
విడుదలకు చర్చలు జరుపుతున్న భారత ఆర్మీ

**కలలో కూడా ఊహించని శిక్షలు వేస్తాం**
ఉగ్రవాదులకు ప్రధాని మోదీ హెచ్చరిక

**అఖిలపక్షానికి వచ్చేందుకు గంట టైం లేదా?**
ప్రధాని తీరుపై అసదుద్దీన్ ఒవైసీ విమర్శ



కశ్మీర్‌లో జవాన్ వీర మరణం › II



**ఫైటర్ జెట్లతో ఐఏఎఫ్ 'ఆక్రమణ్' విన్యాసాలు**

అరేబియా సముద్రంలో యుద్ధనౌకల మోహరింపు

ఉద్రిక్తతల వేళ భారత నేవీ అప్రమత్తం › II

## భారత్‌తో అన్నీ బంద్!

- 'సిమ్లా' సహా అన్ని ఒప్పందాల నిలిపివేత
- వాఘా సరిహద్దు మూత.. వీసాలు రద్దు
- 30లోగా వెళ్లిపోవాలని భారతీయులకు ఆదేశం
- భారత విమానాలకు గగనతలం మూసివేత
- హైకమిషన్‌లో రక్షణ సలహాదార్ల బహిష్కరణ
- ఇస్లామాబాద్‌లో దౌత్య సిబ్బంది తగ్గింపు
- భారత్‌పై పాకిస్థాన్ ప్రతీకార చర్యలు

› II

**పాక్ ఎంబసీలోకి కేక్ బాక్సు!**
వేడుకల కోసమేనా?.. వీడియోపై నెట్టింట చర్చ

## బీఆర్ఎస్ రజతోత్సవ సభతో బెంబేలు

## మళ్లీ చేతులు కలిపిన కాంగ్రెస్ - బీజేపీ

# కుమ్మక్కు కుట్ర



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు ముస్తాబవుతున్న బాహుబలి వేదిక

- సరిగ్గా 3 రోజుల ముందు డైవర్షన్ టాక్టిక్స్
- కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదిక విడుదల
- ఢిల్లీ నుంచి హఠాత్తుగా ఊడిపడ్డ రిపోర్టు
- ఏడాది తర్వాత.. గులాబీ ఉత్సవం వేళ..
- ఇవ్వలేమన్న నివేదిక ఇచ్చేసిన ఎన్డీఎస్ఏ
- గంటలోనే లీక్ చేసిన రేవంత్ సర్కార్
- పార్లమెంట్ ఎన్నికల ముందూ ఇదే తీరు
- బీఆర్ఎస్ టార్గెట్‌గానే నాడు 4 రోజుల్లో హడావుడిగా కాళేశ్వరంపై రిపోర్టు

హైదరాబాద్, ఏప్రిల్ 24 (నమస్తే తెలంగాణ): అది తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయం.. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బరాజ్‌లో ఒక పిల్లర్ కుంగిపోగానే వాయువేగంతో నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) స్పందించింది. సంఘటన జరిగిన గంటల వ్యవధిలోనే ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు చేరుకున్నది. ఇంజినీర్లు కనీసం పిల్లర్ వద్దకు వెళ్లి పరిశీలించకుండానే హస్తినకు తిరిగి పయనమై ఆగమేఘాలపై ప్రాథమిక నివేదిక ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో దాని ఆధారంగా కాంగ్రెస్, బీజేపీ బీఆర్ఎస్‌పై బురదజల్లాయి.

కట్ చేస్తే... మేడిగడ్డ బరాజ్‌లో పిల్లర్ కుంగుబాటు ఘటన జరిగి ఏడాదిన్నర దాటుతున్నది. కానీ, నిన్నటిదాకా ఎన్డీఎస్ఏ తుది నివేదిక ఇవ్వలేదు. నివేదిక ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వం పదేపదే లేఖలు రాస్తున్నది కానీ, హస్తిన నుంచి స్పందన కనిపించదు. అదేమంటే, ప్రాథమిక నివేదికలో సూచించిన దానికి భిన్నంగా తెలంగాణ › 2వ పేజీలో

# ముగ్గురు రైతుల ఆత్మహత్య

**దిగుబడులు రాక.. అప్పులు తీర్చలేక**

**తీవ్ర మనస్తాపంతో బలవన్మరణం**

**ఖమ్మం, యాదాద్రి, మెదక్‌లో విషాదం**



లావుడ్యా భద్రు



కర్రె మహేశ్



జహంగీర్

కారేపల్లి/రాజాపేట/నర్సాపూర్, ఏప్రిల్ 24 : దిగుబడులు రాక.. చేసిన అప్పులు తీర్చే మార్గం లేక తీవ్ర మనస్తాపం చెందిన ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఖమ్మం, యాదాద్రి, మెదక్ జిల్లాల్లో ఈ ఘటనలు చోటుచేసుకున్నాయి. వివరాలు ఇలా.. ఖమ్మం › 2వ పేజీలో




## వడ్లెప్పుడు కొంటరు?

- ధాన్యం కొనుగోళ్లలో సర్కారు నిర్లక్ష్యంపై మండిపాటు
- పలు జిల్లాల్లో మండుటెండలోనూ రైతుల ఆందోళన
- సిరిసిల్ల కలెక్టరేట్ ఎదుట వన్‌పల్లి అన్నదాతల ధర్నా
- గంభీరావుపేట, చందుర్తి మండలాల్లో రాస్తారోకోలు

› 5

యాసంగి ధాన్యం కొనుగోళ్ల విషయంలో సర్కారు నిర్లక్ష్యంపై రైతులు కన్నెర్రజేశారు. వివిధ జిల్లాల్లో గురువారం మండుటెండల్లోనూ ఆందోళనకు దిగారు. సిరిసిల్ల కలెక్టరేట్ వద్ద కరీంనగర్-సిరిసిల్ల ప్రధాన రహదారిపై ధర్నా చేస్తున్న వీర్నపల్లి మండలం వన్‌పల్లి రైతులు



**భూదాన్ భూముల్లో**

## ఐఏఎస్, ఐపీఎస్‌లా!

- ఉన్నతాధికారుల పాత్రపై హైకోర్టు విస్మయం
- కుటుంబ సభ్యుల పేర్లతో కొనుగోలు చేశారని ఆరోపణ
- వాటిని నిషేధిత జాబితాలో చేర్చాలని ఉత్తర్వులు › 2

కేంద్ర, రాష్ట్రాలతోపాటు సీబీఐ, ఈడీలకూ నోటీసులు

# 50 వేలిస్తేనే ఇందిరమ్మ ఇల్లు!

**కాంగ్రెస్ నాయకులు డబ్బులు వసూలు చేస్తున్నరు.. డబ్బులియ్యలేదని పేర్లు తీసేసిండ్రు**

- పేదలను కాదని పెద్దోళ్లకు ఇండ్లు ఎట్ల ఇస్తున్నరు
- లబ్ధిదారుల జాబితాలో అత్యధికులు అనర్హులే
- భద్రాద్రి జిల్లా గుర్రంగూడెంలో భగ్గుమన్న నిరుపేదలు
- రోడ్డుపై రాస్తారోకో.. పోలీసుల జోక్యంతో విరమణ
- విచారణకొచ్చిన ప్రత్యేకాధికారికి గ్రామస్థుల ఫిర్యాదు
- వారితో వాగ్వాదానికి దిగిన అధికార పార్టీ నాయకులు

చంద్రుగొండ, ఏప్రిల్ 24: పేదలకు మంజూరు చేస్తున్నామంటూ ప్రభుత్వం చెప్తున్న ఇందిరమ్మ ఇండ్లను అధికార పార్టీ నాయకులు పెద్దపెద్దోళ్లకు అమ్ముకుంటున్నారని భద్రాద్రి జిల్లా చంద్రుగొండ మండలం గుర్రంగూడెం గ్రామస్థులు ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు అడిగిన డబ్బులు ఇవ్వలేదని తమకు ఇండ్లు రాకుండా చేశారని భగ్గుమన్నారు. చివరికి జాబితాలో పేర్లు కూడా లేకుండా చేశారని ఆందోళన వ్యక్తంచేశారు. ఇందిరమ్మ › 5వ పేజీలో

## కాంగ్రెసోళ్ల వేధింపులు భరించలేక వెళ్లిపోయా!

- అనర్హులకు ఇండ్లు ఇవ్వాలని దౌర్జన్యం
- బానిసలా చెప్పినట్టు చేయాలని ఒత్తిడి
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా లాభం లేదు
- జీపీ కార్యదర్శి ప్రియాంక ఆవేదన

› 5

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జాబితాపై నిలదీత

మంచిర్యాల జిల్లా సుద్దాల గ్రామంలో కార్యదర్శిని ప్రశ్నించిన స్థానికులు




## నాడు గ్రామ స్వరాజ్యం.. నేడు దారిద్ర్యం

- నిరుటి వరకూ పంచాయతీలకు అవార్డుల పంట
- దేశవ్యాప్తంగా 44 గ్రామాలకు అవార్డులు వస్తే ఇందులో 13 అవార్డులు తెలంగాణ రాష్ట్రానికే..
- అత్యధిక అవార్డులతో దేశంలోనే నంబర్‌వన్ స్థానం
- నేడు గ్రామాల్లో కనీస వసతులు కల్పించలేని దుస్థితి

› 5



## నాడు మురిసిన పల్లెలు.. నేడు కన్నీరు

- కేసీఆర్ పాలన స్వర్ణయుగం
- ప్రతి ఊరిలో మెరుగైన జీవనం

› 5

కాంగ్రెస్ పాలనలో గ్రామస్వరాజ్యం గాడితప్పింది: మాజీ మంత్రి కేటీఆర్